విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 4 మే 2024 8పేజీలు

పోరాట యోధులు అతుల్ కుమార్ అంజన్

– ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్

అఖిల భారత విద్యార్థి సమాఖ్య మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ పోరాట యోధులని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ అన్నారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలోని సీపీఐ కార్యాలయంలో అతుల్ కుమార్ అంజన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

వివరాలు మెయిన్‌లో

నేడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రాక

తిరుపతిలో ఎన్నికల ప్రచారం - సాయంత్రం పూలే విగ్రహం నుండి రోడ్ షో

విశాలాంధ్ర – తిరుపతి: తిరుపతి అసెంబ్లీ ఇండియా కూటమి బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి పి.మురళిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచార నిమిత్తం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కే రామకృష్ణ శనివారం ఉదయం తిరుపతి కి చేరుకోనున్నారు. ఉదయం 8 గంటలకు లెనిన్‌నగర్‌లో ప్రచారం నిర్వహించడం జరుగుతుందనీ సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఒక ప్రకటనలో తెలియజేశారు. శనివారం సాయంత్రం 4 గంటలకు బాలాజీ కాలనీ పూలే విగ్రహం నుండి పాత మున్సిపల్ కార్యాలయం వరకు రోడ్డు షో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

హింసకు తావులేకుండా

ఎన్నికలు నిర్వహించాలి

– సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్

విశాలాంధ్ర–తిరుపతి: హింసకు తావు లేకుండా సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనరు నితేష్ వ్యాస్ ఆదేశించారు. నాలుగవ దశలో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల జిల్లా ఎన్నికల అధికారులు, పార్లమెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, వ్యయ పరిశీకులతో శుక్రవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతిలో పార్లమెంటు నియోజక వర్గ సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్, పోలీస్ అబ్జర్వర్ అరవింద్ సాల్వే, తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ప్రదీప్‌కుమార్, అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు వీజీ శేషాద్రి, మీను ఓలా ఈ కాన్ఫరెన్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నితేష్‌వ్యాస్ మాట్లాడుతూ... హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోకుండా... రీ పోల్‌కు తావు లేకుండా పారదర్శక, నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా అందరూ కృషి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ విధులు కేటాయించబడిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కీలకం అన్నారు. వారికి ఈవీఎం వాడకంపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ ప్రక్రి యలో చేయాల్సిన పనులు, చేయకూడని పనులు అనే అంశాలు హ్యాండ్ బుక్‌లో స్పష్టంగా ఉన్నాయన్నారు. వీటిపై అవగాహన కలిగి చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియలో లోపం ద్వారా రీపోల్‌కు అవకాశం ఉండరాదని స్పష్టం చేశారు. ఈవీఎం వినియోగం, రీప్లేస్మెంట్ కు ఒక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఉందని...ఆమేరకు మాత్రమే చర్యలు ఉండాల న్నారు. పోస్టల్ బ్యాలెట్‌జాగ్రత్తగా స్ట్రాంగ్‌రూంనందు భద్ర పరచాలన్నారు. వీడియోగ్రఫీ ఉండాలన్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్, పోల్ అయ్యాక రిసెప్షన్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

2

పీడిత వర్గాల నేతను

గెలిపించుకుందాం

ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో పీడిత వర్గాల అభ్యున్నతికి పనిచేసే 'ఇండియా' కూటమి అభ్యర్థి పి. మురళిని గెలిపించుకుందామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగరం చెన్నారెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో సీపీఐ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వివరాలు మెయిన్‌లో

జూన్ 1 నుండి 5 వరకు

తిరుమలలో హనుమాన్ జయంతి ఉత్సవాలు

---- వార్త 8లో ----

పోస్టల్ బ్యాలెట్‌కు

ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు

వార్త 8లో

5, 6 వ తేదీలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని

వినియోగించుకోవాలి

వార్త 8లో

ఎన్నికలు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి) ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు, పర్యవేక్షణ ఉండాలన్నారు. పోలింగ్ కి 72 గంటల ముందు నగదు, మద్యం, ఉచితాల పంపిణీ వంటివి జరగకుండా నిఘా ఉంచాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో లైటింగ్, త్రాగు నీరు తదితర మౌలిక సదుపాయాలు ఉండాలని సూచించారు. ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు, నీడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక తిరుపతి నుంచి ఉజ్వల్ కుమార్ ఘోష్ మాట్లాడుతూ... తిరుపతి పార్లమెంటు పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధతగా ఉన్నామన్నారు. పోలీస్ అబ్జర్వర్ అరవింద్ సాల్వే మాట్లాడుతూ... ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు అయ్యాయని స్వయంగా పరిశీలిం చానన్నారు. ఎస్ఎస్టీ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తదితర ఏర్పా ట్లు నిబంధనల మేరకు ఉన్నాయన్నారు. సెక్యూరిటీ ప్లాన్ నిబం ధనల మేరకు సిద్ధంగా ఉన్నాయన్నారు. పార్లమెంటరీ నియోజ కవర్గ వ్యయ పరిశీలకులు ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ... అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లాల చెక్ పోస్టులు ఏర్పాటు ఉన్నాయని... ఎప్పటికప్పుడు సీజర్ అంశాలు, ఎన్నికల వ్యయ పరిశీలన జిల్లాలో పక్కాగా ఉన్నాయన్నారు. జిల్లాలో సుమారు రూ. 20 కోట్ల వరకు సీజర్ చేశారన్నారు. జిల్లా యంత్రాంగం అన్ని సంసిద్ధంగా ఏర్పాట్లు చేశారని తెలిపారు. కలెక్టరు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...రాజకీయ పార్టీల అభ్యర్థులతో సమావేశం నిర్వహించి తదుపరి ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు బీఎల్వోల ద్వారా సంబంధిత ఓటరుకు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. 2019లో రీపోల్ జరిగిన చరిత్ర ఉందని, చంద్రగిరి, తిరుపతి రెండు సెన్సిటివ్ అసెంబ్లీ నియోజకవర్గాలన్నారు. వాటిలో కేంద్ర బలగాలతో పాటు రాష్ట్ర బలగాలు, వంద శాతం వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ నియా మకం... అవసరం మేరకు వీడియోగ్రఫీ చేపడుతున్నామన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పాక్షిక పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామన్నారు. కనీస మౌలిక సదుపాయాలు పోలింగ్ కేంద్రాలలో కల్పించడంతో పాటు నీడ, వీల్ చైర్స్, ర్యాంపు, మెడికల్ టీమ్ ఫ్లూయిడ్స్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇక తిరుపతి ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ మాట్లాడుతూ... చంద్రగిరి, తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గాలు సెన్సిటివ్ అని, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామన్నారు. ఫ్లాగ్ మార్చ్ 840 పైగా నిర్వహించామని... అదనపు 3 కంపెనీల బలగాలు అవసరమున్నాయని తెలిపారు.

అందుబాటులో ఉంటా... ఆదరించండి

-బియ్యపు మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అందుబాటులో ఉంటా... తనను ఆదరించాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా మంగళవారం ఆయన శ్రీకాళహస్తి మండలం శనగలమిట్ట, పెనుభాక, కమ్మ కొత్తూరు, గోపాలకృష్ణ కాలనీ, అక్కుర్తి ఎస్టి కాలనీ, అక్కుర్తి, ఉడమలపాడు, ముద్దుమూడి, ముచ్చువోలు ఎస్సీ కాలనీ, ముచ్చువోలు, వేలవేడు, ఈంద్రపల్లి, ఎంపేడు, ఎస్సీ కాలనీ, ఎంపేడు, పోలి, వాంపల్లి, మాదిరిపల్లి, ఆంజనేయపురం, జగ్గరాజుపల్లి, గోవిందరావుపల్లి, వెలంపాడు, మన్నవరం, కోట, గుండ్లపల్లి, కాలంపల్లి, మేలచ్చూరు, బీవీపురం, కుంటిపూడి, రామానుజపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తిలో తాను లోకల్ అని... నాన్ లోకల్ అభ్యర్థికి ఓటు వేయొద్దని ఆయన కోరారు. తనను గెలిపిస్తే శ్రీకాళహస్తిని అభివృద్ధి చేస్తామన్నారు. ఇక జగన్ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఆయన్ను మరోసారి ముఖ్య మంత్రిని చేయాలని కోరారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బర్రి హేమ భూషణ్ రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, నాగోలు శ్రీనివాస్ రెడ్డి, దామ తోటి ముని, నరసింహారెడ్డి, రవి, శంకర్ రెడ్డి, మనోహర్, కిష్ట య్య, శ్రీనివాసులురెడ్డి,వెంకటరెడ్డి,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

FormatC-1

(for candidate to publish in Newspapers ,TV) Declaration about criminal cases
(As per the judgment dated 25thSeptember, 2018, of Hon'ble Supreme Court in WP(Civil)No.536 of 2011(Public Interest Foundation &Or's. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **P. MURALI, D.NO. 19-13-4/17, LENIN NAGAR, NEAR SRINIVASA KALYANA MANDAPAM, TIRUPATHI, TIRUPATHI DISTRICT, ANDHRAPRADESH - 517501**

Name of political party : **COMMUNIST PARTY OF INDIA**

name of the constituency :**176 - TIRUPATHI,**

Name of Election :**ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY 2024 (GENERAL)**

I, **P. MURALI**, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Cr. No	Sec. of Law	Police station	Stage of the Cases
1	457/2022	U/s 151 Crpc Date: 29.11.2022	Alipiri	Bound Over
2	232/2020	U/s 151 Crpc Date; 17.11.2022	SVU	Bound Over
3.	66/2015	U/s 151 Crpc Date: 14.05.2015	Tirupathi Rural	Bound Over
4.	71/2017	U/s 151 Crpc Date: 24.07.2017	Srikalahasthi town	Bound Over
5.	80/2015	U/s 151 Crpc Date:23.03.2015	Tirupathi East	Bound Over
6	323/2011	U/s 151 Crpc Date: 08.11.2011	Tirupathi East	Bound Over
7	57/2015	U/s 447, 427 r/w 149 IPCDate: 13.01.2013	SVU Campus	Bound Over
8	513/2021	U/s 151 Crpc Date: 22.07.2021	Tirupathi East	Bound Over
9	37/2010	U/s 151 Crpc Date: 16.02.2010	Tirupathi East	Bound Over
10	11/1012	U/s 151 Crpc Date: 22.02.2012	SVU Campus	Bound Over
11	191/2010	U/s 151 Crpc Date:06.12.2010	Puttur Urban	Bound Over

B)Details about cases of conviction for criminal offences

Sl. no.	Name of the Court& date(s) of order(s)	Description of offence & punishment imposed	MaximumPunishment Imposed
	NIL	NIL	NIL

Sd/- P. MURALI,
TIRUPATHI ASSEMBLY CONSTITUENCY

టెన్త్ విద్యార్థులకు ఐటి/ఐటిఎస్పై శిక్షణ

విశాలాంధ్ర - చంద్రగిరి: పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఐటి/ఐటిఎస్ తాత్కాలిక కోర్సులో 12 రోజుల శిక్షణ ఇవ్వడం జరిగిందని ఒకేషనల్ ఉపాధ్యాయుడు రియాజ్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పది పాసైన విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్లో భాగంగా ప్రభుత్వ సహకారంతో ఐటి/ఐట 'ఎస్పై' ఇంటర్న్షిప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒకేషనల్ టెక్నికల్ కోర్సో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ఉన్నత విద్యా భ్యాసానికి దోహదపడగలదన్నారు. ఇందులో విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందించడం జరుగుతుందన్నారు. ఆ మేరకు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుక్రవారం పాఠశాల హెచ్ఎం విజయ ఆధ్వర్యంలో జిసిడిఓ పుష్ప ఒరుగొండ, ఒకేషనల్ ఎడ్యుకేటర్ జయంత్ కుమార్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.

టీడీపీలో చేరిన గొల్లపల్లె వాసులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం బీవీపురం గొల్లపల్లెకు చెందిన పలువురు శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్డీయే కూటమి విజయానికి సహకరించాలని ఈ సంద ర్భంగా ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. టీడీపీ లో చేరిన వారిలో దాసా శంకరయ్య, కన్నయ్య, చెం చయ్య, మునిరత్నం, ప్రభాకర, రత్నయ్య, మురగ య్య, గురు చంద్ర, వెంకటయ్య, రమణయ్య, చింతా వెంకటయ్య, రమణయ్యతో పాటు ముచ్చివోలు నుంచి రంగయ్య, వెంకటాద్రి, హరిబాబు, తిరుమల తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు తాటిపర్తి ఈశ్వరరెడ్డి, తాటిపర్తి రవీంద్రనా థరెడ్డి, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 6 నుండి జీ తెలుగులో జానకి రామయ్యగారి మనవరాలు

విశాలాంధ్ర - తిరుపతి : ఆప్యాయత అనురాగాల మధ్య సాగే అందమైన ప్రేమ కథతో రూపొందుతున్న సీరియల్ జానకి రామ య్య గారి మనవరాలు ఈనెల 6 నుంచి జీ తెలుగులో ప్రసారం కానున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.జానకి రామయ్యగారి మనవరాలు సీరియల్ కథ తరతరాల నుంచి వస్తున్న మిఠాయి వ్యాపారం చేస్తున్న ఉత్తమ్ (రాజీవ్) చుట్టూ తిరుగుతుందన్నారు. కుటుంబం, ప్రేమ మధ్య సాగే ఆసక్తికర కథాంశంతో సాగే జానకి రామయ్యగారి మనవరాలు జీ తెలుగు వీక్షకులను అలరించేందుకు సిద్ధమైందన్నారు. ఈ సీరియల్లో రాజీవ్, సంగీత ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ఫాతిమా బాబు, రాజశేఖర్, అర్చన, జాకీ, కల్యాణ్ ప్రసాద్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారన్నారు. ప్రతిభావంతులైన నటీనటులు, అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే జానకి రామయ్య గారి మనవరాలు సీరియల్ మీరూ తప్పక చూడాలన్నారు. ఈ సీరియల్ సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమ వుతుందని వివరించారు.

FORMAT C-1

Declaration about Criminal cases (as per the Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court in W.P. (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of Candidate & Anr.

Name and address of Candidate:	**KHANDADI SHAIK ANWAR BASHA** son of **KHANDADI SHAIK MAGBUL SAB** Aged 44 Years, resident of **H.No. 27-136/6/1-4, Rahamath Nagar, Punganur - 517247, Andhra Pradesh**
Name of Political Party:	**SOCIAL DEMOCRATIC PARTY OF INDIA**
Name of Election:	**Legislative Assembly election (MLA)**
Name of Constituency:	**165- Punganur Assembly Constituency**

I, Khandadi Shaik Anwar Basha, a candidate for the above mentioned election declare for public information the following details about my criminal antecedents.

S.No.	Pending Criminal Cases			Details about cases of conviction of criminal offence	
	Name of Court	Case No.and status of case	Selection(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & date(s) of Order(s)	Description of offence(s) & Punishment imposed
1.	1st JMFC, Punganur	Cr.No.437/2021 Punganur Urban PS.	U/S 341,269 270 OF IPC, 32 PA 1861;	TRIAL PENDING IN 1ST JMFC, PUNGANUR	Punishment for wrongful restraint of any person shall be punished simple imprisonment which may be one month or fine of Rs.500/-
2.	1st JMFC, Punganur	CRIME NO.500/2020 & ITS C.C.NO.99/2021, Punganur Urban PS.	UNDER SECTIONS 341, 269, 270, 290 R/W 34 IPC	THIS CASE ACQUITTED IN-- 1S JMFC, PUNGANUR ON 21.11.2022	Punishment for wrongful restraint of any person shall be punished simple imprisonment which may be one month or fine of Rs.500/-
3.	1st JMFC, Punganur	CRIME NO.506/2020 & ITS C.C.NO.113/2021 Punganur Urban PS.	UNDER SECTIONS 341, 269, 270, 290 R/W 34 IPC.	THIS CASE ACQUITTED IN- 1st JMFC, PUNGANUR ON 04.08.2022	Whoever unlawfully or negligently does any act which is, which he knows or has reason to believe to be, likely to spread any disease dangerous to life shall be punishable term which may be extended term 6 months or with fine.
4.	1st JMFC, Punganur	S.C.SPL.NO.46/2018 ITS CRIME NO.66/2018; Punganur Urban PS	U/S 143, 427, 323, 324, 147, 148 R/W 149 IPC, 3(1)(S), 3(2)(VA) S.C.&ST POA. ACT	THIS CASE IS NOT CONCERNED WITH THIS CANDIDATE THERE IS ANOTHER PERSON BY NAME "ANWAR @ ANNU", BUT NOT K.S.ANWAR	Not applicable

Sd/- KHANDADI SHAIK ANWAR BASHA

165- Punganur Assembly Constituency Candidate

సమాజ శ్రేయస్సు కోరే వారిని గెలిపించండి

- పెద్దిసిగారి శ్రీనివాసులురెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సమాజ శ్రేయస్సు కోరే వారిని ఈ సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి పెద్దిసిగారి శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శ్రీకాళహస్తిలో అధికార పార్టీ నేతలు చేస్తున్న అక్రమాలు, దౌర్జన్యాలు గురించి ఆయన వివరించారు. ఓట్ల కోసం ప్రజల వద్దకు వస్తారు తప్ప... ఆ తరువాత ప్రజల సమస్యలు గురించి పట్టించుకోరని ఆయన వాపోయారు. ధనస్వామ్యంపై పోరాటం చేస్తున్న తనకు ఒక్క అవకాశం ఇస్తే శ్రీకాళహస్తిని అభివృద్ధి బాటలో పరుగులు తీయిస్తామన్నారు. స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను తెరిపిస్తామన్నారు. అదే విధంగా శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందే విధంగా కృషి చేస్తానని శ్రీనివాసులురెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి అభివృద్ధి కాంక్షించే తనను ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, భాస్కర రాజు, చెంగల్ రెడ్డి, చంద్రారెడ్డి, భాస్కరరెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, సాయి దత్త,రత్నం,లోకనాథం పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపుకోసం

ఇంటింట ప్రచారం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ మన్నూరు సుగుణమ్మ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపుకోసం 24 వార్డ్ ఇంద్రా నగర్ నందు ఇంటింట ప్రచారం చేయడం జరిగినది. ఈ సంధర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ రేపు జరగబోవు మే 13.05.2024 ఎన్నికలలో భాగంగా సీరియల్ నెంబర్ 03 పై మీ అమూల్యమైన వోటు ను వేసి గెలిపించాలని ప్రజలను కోరుతూ ఇంటింట ప్రచారం చేయడం జరిగినది. రాష్ట్రంలో ఈ అరాచకపు పాలన పోవాలంటే కూటమి అభ్యర్థులని గెలిపించుకోవాలని తిరుపతిలో జరుగుతున్న భూదందాలు విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలను అరికట్టాలంటే తిరుపతి అభ్యర్థి అయిన ఆరని శ్రీనివాసులు గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. తిరుపతి నందు అభివృద్ధి జరిగిందంటే అది ఒక తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగిందని తెలియజేశారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల పేరుతో బాండ్లపై వందలాది కోట్లను దోచుకున్నారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్ ఇంచార్జి బుల్లెట్ రమణ ,తిరుపతి నియోజకవర్గ పరిశీల కులు చిట్టీ బాబు ,యూనిట్ ఇంచార్జి రాజారాం, విశ్వనాధయ్య, రాణెమ్మ, అరుణమ్మ, సరళ, లలితమ్మ, గంగు రాణి మరియు వార్డు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

నేడు ముక్కంటికి ధారా పాత్ర ఏర్పాటు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చైత్ర బహుళ ఏకాదశి శనివారం మధ్యాహ్నం 12.35 గంటలకు డొల్లు కర్తరి ప్రారంభం అవుతున్న కారణంగా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో స్వామి వారికి ధారా పాత్ర ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండవ కాల అభిషేకం తరువాత స్వామి వారి మూలవిరాట్ పై భాగాన ధారా పాత్ర నెలకొల్పుతామన్నారు. ఈ నెల 11వ తేదీ రాత్రి 10.21 గంటలకు నిజ కత్తెర ప్రారంభం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదీ వైశాఖ బహుళ షష్టి మంగళవారం రాత్రి 7.23 గంటలకు కత్తెర త్యాగం చేస్తామన్నారు. ముక్కంటి భక్తులు ఈ విషయం గమనించాలని ఈవో ఎస్వీ నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

Format C-1

(For Candidate to publish in news Papers, TV)

Declaration about criminal cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **BODE RAMACHANDRA S/o MUNEPPA aged 41 years, Resident of H. No.6-108/2, KK PALYAM, PUNGANUR, CHITTOOR DISTRICT-517247, ANDHRA PRADESH .**

Name of political party : **BHARATHA CHAITANYA YUVAJANA PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **ANDHRA PRADESH STATE LEGISLATIVE ASSEMBLY.**

Name of Constituency : **165 - PUNGANUR CONSTITUENCY**

I, **BODE RAMACHANDRA,** a candidate for the above mentioned election, declare for public information the following about my criminal antecedents:

(A) Pending Criminal Cases

S.NO.	Name of court	Case No. and dated	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	Additional Junior Civil Judge, Punganur.	Crime No.57 of 2024 Chowdepalli P.S., Dated: 26.03.2024	Case is under investigation.	section 188, 341, 285, 336, 290 r/w 34 IPC
2	Criminal Petition. No. 837 of 2024 pending before the Hon'ble High Court of A.P., High Court Stayed.	Punganur P.S Crime No. 76 of 2024 Dated: 06.02.2024	Case is under investigation.	Under section 171-E, 171-F IPC, 34(a)r/w 34(1)(i) AP Excise New Amendment Act 2020
3	Criminal Petition. No. 836 of 2024 pending before the Hon'ble High Court of A.P.,	Ramasamudram P.S. Crime No. 35 of 2024 Dated: 07.02.2024	Case is under investigation.	Under section 171- E IPC
4	Criminal Petition. No. 835 of 2024 pending before the Hon'ble High Court of A.P.,	Punganur P.S. Crime No. 75 of 2024 Dated: 06.02.2024	Case is under investigation.	Section 171- E, 171- F IPC, 34(a) r/w 34(1)(i) AP Excise New Amendment Act 2020
5	The case was charged on 30.03.2024 but not taken on file. Charge Sheet on 30.03.2024	Somala PS Crime No. 217 of 2023 Dated: 13.12.2023	Case is under investigation.	Section 504, 505(2), 153a r/w 34 IPC
6	The case was charged on 29.03.2024 but not taken on file. Charge Sheet on 29.03.2024	Somala P.S. Crime No. 218 of 2023 Dated: 14.12.2023	Case is under investigation.	Section 353, r/w 34 IPC
7	Not Applicable.	Punganur P.S Crime No. 20 of 2024 Dated: 12.01.2024	Case is under investigation.	section 143, 353,506 r/w 149 IPC
8	Not Applicable.	Somala P.S.Crime No. 22 of 2024 Date: 25.01.2024	Case is under investigation.	section 153a,109,506 r/w 34 IPC
9	Not Applicable.	Kallur P.S. Crime No. 1 of 2020 Dated: 06.01.2020	Case is under investigation.	Section 102, 34(a) Of AP Excise Act
10	CRLMP.No.747of 2023 stay pending before the Hon'ble High Court of A.P.	Punganur P.S. Crime No. 193 of 2022 in CC.No. 572 of 2022 Dated: 17.06.2022	Case is under investigation.	Section 353 r/w 34 IPC

తరువాయి 5వ పేజీలో

థామస్సును గెలిపించండి

విశాలాంధ్ర - కార్వేటినగరం : జీడి నెల్లూరు ఎమ్మెల్యేగా డాక్టర్ థామస్సును గెలిపించాలంటూ మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని పోతి వాణిగుంట, బిల్లు దొన, పట్టిమ వారి ఇల్లు, విజయ మాంబాపురం, పాచిగుంట, తదితర గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ శిక్ష వల్ల కలిగే లాభాల గురించి ఓటర్లకు వివరించారు. డాక్టర్ థామస్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి, అదేవిధంగా చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని వారు పేర్కొన్నారు... చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేస్తామని ఓటర్లు చిరునవ్వుతో చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు, బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, మాజీ డిఎల్డిహెచ్ చైర్మన్ తిరుమల నాథ్, నాయకులు సంధాని, గురువర్మ, చంద్రశేఖర్ నాయుడు, తిరుమల, జగన్నాథం, ప్రసాద్, మురళి, జన సైనికులు జ్యోతి, రాఘవ, రూప్ కుమార్, శోభన్ బాబు, బిజెపి నాయకుడు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కావాలంటే ఆశీర్వదించండి

-బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి అభివృద్ధి కావాలంటే తనను ఆశీర్వదించాలని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి మండలం వేలవేడు, పోలి, వాంపల్లి, భీమవరం, గంగలపూడి గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. అదేవిధంగా ఎన్డీయే కూటమి మేనిఫెస్టో గురించి ప్రజలకు తెలిపారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో చెలికం పాపిరెడ్డి, తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, కాపి రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, హరి, ముద్దునాయుడు, కృష్ణ యాదవ్, ఎన్డీయే నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న చేసిన అభివృధి,సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జగనన్న చేసిన అభివృధి,సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియచేస్తూ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి బియ్యపు పట్టణంలోని 19వ వార్డ్, ఎం.ఎం వాడలో ప్రతి గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. పవిత్ర రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో ఎప్పుడు లేని అభివృద్ధిని మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి చేసి చూపించారని. పట్టణ నాలుగు వీధుల్లో భూగర్భ విద్యుత్, హిందూ స్మశాన వాటిక కూడా ఏర్పాటు చేసారని, అదేవిధంగా స్వర్ణముఖి నది సుందరీకరనాకు నాంది పలికారని త్వరలోనే వాటిని కూడా పూర్తి చేస్తామని తెలిపారు. బియ్యపు మధుసూదన్ రెడ్డిని గెలిపించాలని పవిత్రరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాధవయ్య, లోకేష్ యాదవ్, మాతయ్య, శంకర్, గాదిపాకుల కిరణ్, శివ, దేవి ,గణేష్, నంద, మురళి యాదవ్, పంతులు, మల్లికార్జున్ గౌడ్, చంద్ర, శివ యాదవ్, హరి నాయుడు, చింతమని పాండు, శివమణి, పద్మ,దీపిక, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో పెయిడ్ ఆర్టిస్టులను ప్రజలు నమ్మరు

- జనసేనాని అబ్జర్వర్స్ ఆశాభావం

విశాలాంధ్ర-తిరుపతి: తమ జనసేనాని పవన్ కళ్యాణ్ పై ముద్రగడ పద్మనాభం ఎన్ని ఆరోపణలు చేసినా పిఠాపురం ప్రజల నమ్మరని .. లక్ష మెజార్టీతో గాజు గ్లాసు గుర్తు ను గెలిపించుకుంటామని తిరుపతి జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ వెల్లడించారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శుక్రవారం మీడియా ముందు తిరుపతి జనసేన పార్టీ అబ్జర్వర్స్గా నియమించిన అతీగ కృష్ణ , కూరగాయల లక్ష్మపతి లను మీడియాకు పరిచయం చేస్తూ..కిరణ్ మాట్లాడారు ముద్రగడ్డ పద్మనాభం సొంత కూతురే ఆయన కు రివర్స్ అయింద న్నారు. ఇప్పుడు చెప్పుతో కొట్టినట్లు మాట్లాడి ందని.. మరో సారి ముద్రగడ ఓవరాక్షన్ చేస్తే చెప్పుతో కొట్టేదానికి కూడా ఆమె సిద్ధం ఉందని చురకలు విసిరారు. వైసీపీ అధికారంలో లేకపోయినా అధికారులు వైకాపా భజన చేస్తున్నారని మండిపడ్డారు. తమను పోలీస్ అధికారులు ఆంక్షలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత సిఎస్ , డీజీపీలను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన సూత్రధారి చేతివాటం ఉన్న అశోక్ రెడ్డిని కూడా మార్చాలని ఆరో.ఈ సి లకు లెటర్ రాశామని తెలియజేశారు. ఏది ఏమైనా రానున్నది... ఎన్డిఏ ఉమ్మడి కూటమి పార్టీల పాలనే నని పిలుపునిచ్చారు.

11	Not Applicable.	Punganur P.S. Crime No.506 of 2023 Dated: 15.12.2023	Case is under investigation. Respondent was Bound over	Section 151 Cr.PC
12	False C.No C3/34/DCRB/CTR/SC ST/2023 Dt 11.12.2003	Punganur P.S.Crime No. 285 of 2023. Dated: 13.08.2023	Case is under investigation.	Section 342,506,r/w 34 IPC, 3(1) (r), 3(1) (s), 3(2)(va) SC ST POA ACT
13	PT Honble Court AJCJ Thirupathi vide 102/2024	Gajulamandyam P.S Crime No. 116 of 2023 Dated: 28.07.2023	Case is under investigation.	Section 188, 341IPC
14	PT.	Kallur P.S.Crime No.89 of 2023 Dated:28.07.2023	Case is under investigation.	Section 143, 341,188 r/w 34 IPC
15	The case was charged on 15.09.2023 but not taken on file.	Somala P.S. Charge Sheet on 15.09.2023 Crime No. 90 of 2023 Dated: 16.05.2023	Case is under investigation.	Section 143,341,506r/w 149 IPC
16	PT	Punganur P.S. Crime No. 169 of 2023 Dated: 13.05.2023	Case is under investigation.	Section 448,352, 323, 506, 427 r/w 34 IPC, 3(1) (r), 3(1) (s), 3(2)(va) SC ST POA ACT
17	High Court Stay	Punganur P.S. Crime No. 400 of 2022 Dated : 04.12.2022	Case is under investigation.	Section 341,143 r/w 34 IPC
18	High Court Stay	Punganur P.S. Crime No. 399 of 2022 Dated: 04.12.2022	Case is under investigation.	Section 353, 336,290 r/w 34 IPC
19	MC No 151/2022 Dt 27.12.2002	Punganur P.S.Crime No. 398 of 2022 Dated: 04.12.2022	Case is under investigation.	Section 151 CRPC
20	CRLMP.No. 9194 of 2022 stay pending before the Hon'ble High Court of A.P.	Madanapalle I town P.S. Crime No. 370 of 2020 in CC.No. 670 of 2022 Dated: 08.08.2022	Case is under investigation.	Under section 4 of Unlawful activities (Prevention) Act, 1967
21	CRLMP.No. 9179 of 2022 stay pending before the Hon'ble High Court of A.P.	Madanapalle II town P.S. Crime No. 360 of 2020 in CC.No. 674 of 2022 Dated: 08.08.2022	Case is under investigation.	Section 4 of Unlawful Activities (prevention) Act 1967
22	High court Stay	Punganur P.S. Crime No. 397 of 2022 Dated: 04.12.2022	Case is under investigation.	Section 353,109 r/w 34 IPC
23	Not Applicable.	Kallur P.S. Crime No. 1 of 2020 Dated: 06.01.2020	Case is under investigation.	Section 102, 34(a) Of AP Excise Act
24	CRLMP.No. 235 of 2020 stay pending before the Hon'ble High Court of A.P	Sodum P.S. Crime No. 1 of 2020 Dated: 06.01.2020	Case is under investigation.	Section 34(a) Of AP Excise Act, 41,102, CrPC r/w 34IPC
25	CRLMP.No. 234 of 2020 stay pending before the Hon'ble High Court of A.P. Charge Sheet Pending on on 30.10.2022.	Somala P.S. Crime No. 2 of 2020 Dated: 06.01.2020	Case is under investigation.	Section 102, 34(a) Of AP Excise Act
26	CRLMP.No. 276 of 2020 stay pending before the Hon'ble High Court of A.P. Charge Sheet on 27.01.2021	Chowdepalli P.S. Crime No. 2 of 2020 Dated: 06.01.2020	Case is under investigation.	Section 102, 34(a) Of AP Excise Act

తరువాయి 6వ పేజీలో

యువతకు ఉపాధి కల్పన ఉజ్వల భవిష్యత్ టిడిపితోనే సాధ్యం

- టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : యువతకు ఉపాధి కల్పన ఉజ్వల భవిష్యత్తు టిడిపి తోనే సాధ్యమని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ రెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులతో కలిసి కూటమి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరించారు. ఈసందర్భంగా బాలాజీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా యువతకు అనేక హామీలు ఇచ్చి వారిని మభ్య పెట్టి అధికారంలోకి వచ్చాక వారికి తీరని ద్రోహం చేశారని మెగా డీఎస్సీ వేస్తానని చెప్పి ఐదేళ్లపాటు నిరుద్యోగులను ఊరించి ఎన్నికల కోడ్ అమల్లోకి రావడానికి నెల రోజులు ముందు కేవలం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారని ఎన్నికల కోడ్ వల్ల ఆ ప్రక్రియ కూడా నిలిచిపోయిందని అదేవిధంగా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఒకే ఒకసారి ప్రకటించి ఆ పోస్టులు కూడా భర్తీ చేయలేదని గతంలో టిడిపి ప్రభుత్వం అమలు చేసిన నిరుద్యోగభృతిని కూడా నిలిపేశారని అటు ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు లేక ఇటు ఉపాధినిచ్చే పరిశ్రమలను తీసుకు రాకపోవడంతో చదువుకున్న లక్షల మంది యువత తీవ్ర నిరాశ ని స్పృహంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆవేదనను తీర్చేందుకు అండగా నిలిచేందుకు టిడిపి జనసేన మేనిఫెస్టోలో అనేక రకాల వరాలు ప్రకటించారని అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ పై తొలి సంతకం పెడతానని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల మేని ఫెస్టోలో పెట్టి ఉన్నారని అదేవిధ ంగా కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగులకు నెలకు రూ. 3000 చొప్పున నిరుద్యోగ భృతి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ వంటివి నిరుద్యోగుల్లో యువతలో ఆనందోత్సవాలను నింపే అనేక నిర్ణయాలు ప్రకటించారని గుర్తు చేశారు. అదేవిధంగా కూటమి అధికారంలోకి వస్తే గ్రామ వార్డు వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేస్తామంటూ వైకాపా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాలను యధావిధిగా కొనసాగిస్తారని వాలంటీర్లకు ఇప్పుడు ఇస్తున్న రూ. 5000 వేతనాన్ని రూ. 10000 వేలకు పెంచుతారని అదేవిధంగా వాలంటీర్లలో ఉన్నత చదువులు చదివిన వారికి వారి వారి అర్హతను బట్టి నైపుణ్యాభివృద్ధి లో శిక్షణ ఇచ్చి వారి ఉన్నత ఆర్థిక స్థితికి తోడ్పడేందుకు టిడిపి అండగా ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజ కవర్గంలో మాజీ మంత్రివర్యులు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పాలన స్కిట్ కాలేజ్ కీ పూర్వ వైభవం కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తోనే సాధ్యమని స్పష్టం చేశారు.

మంచికి ఓటు వేయండి.. సంక్షేమాభివృద్ధిని కొనసాగించండి

- చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి కొనసాగేందుకై ఎన్నికలలో వైకాపాకు ఓటేయాలని చంద్రగిరి నియోజకవర్గ వైకాపా అభ్యర్థి చెవి రెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు . శుక్రవారం పాకాల మండలంలో చెవి రెడ్డి మోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నేంద్రగుంట నుండి పాకాల వరకు భారీగా స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా యువకులు అధిక సంఖ్యలో స్కూటర్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే చంద్రగిరి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సఫలీకృతుల య్యారన్నారు. గతంలో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలిచినవారు మంత్రులుగా, ముఖ్యమంత్రిగా పనిచేశారని కానీ ఏనాడూ, ఏ ఒక్కరూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయలేదని ఎద్దేవాచేశారు. నాలుగు దశాబ్దాల అభివృద్ధి , ఈ ఐదేళ్లలో జరిగిందన్నారు. ప్రతి పంచాయతీకి రూ.3 కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధికి బాటలు వేశామన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో సిమెంట్ రోడ్డు లేని పల్లెలు లేవని ఇదంతా 2019 నుంచి 2024 మధ్య జరిగిన అభివృద్ధిగా సగర్వంగా చెబుతున్నానన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతిగడపకు లబ్ధి చేకూర్చారని, మంచి చేస్తున్న జగనన్నను ముఖ్యమంత్రిగా మళ్లీ గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేవలం జగనన్నకే దక్కుతుందన్నారు. టీడీపీ మోసపూరిత మాటలకు మోసపోవద్దని ప్రజలకు సూచించారు. సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్న తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈనెల 13న జరగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలన్నారు. పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి ప్రజలం దరూ సంతోషంగా ఉండాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలన్నారు. అందుకు ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు. మీ అందరికీ అండగా నేనుంటాను అని పార్టీ కేడర్ కు భరోసా ఇచ్చారు. పోలింగ్ కు 10 రోజులు గడువు మాత్రమే మిగిలింది. మంచిని గెలిపించుకునేందుకు మనమందరం కష్ట పడాలని పార్టీ కేడర్ కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వండి

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని గోపిశెట్టి పల్లె గ్రామానికి చెందిన సమాజ సేవకులు డాక్టర్ ఎస్.కే.పలని రెడ్డిని బెంగళూరు వారి స్వగృహం నందు టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ తమ్ముడు నిధి ఆధ్వర్యంలో మూడు మండలాల నుంచి 30 మంది కార్యకర్తలతో కలిసి బెంగళూరుకు వెళ్లి టిడిపి పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. బిజెపి నాయకుడు యువరాజును సాలువ కప్పి సన్మానిం చారు. అదేవిధంగా నిధి కూడా ఎస్కే పాలన రెడ్డిని సాల్వ్ కప్పి పుష్ప గుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, గోవిం దస్వామి, జయచంద్ర రాజు పాల్గొన్నారు.

27	CRLMP.No. 259 of 2020 stay pending before the Hon'ble High Court of A.P.	Punganur P.S. Crime No. 8 of 2020 Dated: 06.01.2020	Case is under investigation.	section 41,102, 34(a) Of AP Excise Act
28	Savli Court , Gujarat	Savli Court , Gujarat Registration No: 1861/2018 Dated 26-11-2018	Case is under investigation.	138 NI ACT, 1881,

(B) Details above the cases of conviction for criminal offences

S.NO.	Name of court	Case No. & Date	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description offences(s)
1	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable

*In the case of election to council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- BODE RAMACHANDRA

165 - PUNGANUR CONSTITUENCY

ప్రజారంజకపాలన చంద్రబాబు నాయుడుకే సాధ్యం

- ఎన్నికల ప్రచారంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలం

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్రంలో ప్రజారంజకపాలన రావాలంటే ఒక్క చంద్రబాబు నాయుడుకే సాధ్యమని సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని రాచపాలెం ,చిన్నఈటిపాకం,కొత్త మారికుప్పం,అమావాస్‌రెడ్డి కండ్రిగ,ఎన్.ఆర్.అగ్రహారం, కన్నవరం, అల్లప్పగుంట,జడేరి గ్రామాల్లో టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లగా రాష్ట్రంలో విధ్వంసకర పాలన కొనసాగిం దన్నారు.ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవన్నారు.సంక్షేమ పథకాల అమలు కూడా అప్పులతోనే నడవాల్సి వచ్చిందని ఆయన గుర్తు చేశారు.సంపద సృష్టి లేకపోవ డంతో అనేక రంగాలు కుదేలైందన్నారు.అయితే ప్రస్తుత తరుణంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు.ప్రజా సంక్షేమ దృష్టిలో ఉంచుకొని సూపర్ సిక్స్ మేనిఫెస్టోను విడుదల చేసామన్నారు. ఇందులో భాగంగా ప్రతి కుటుంబంలో చదువుకున్న పిల్లలకు ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు.సామాజిక భద్రత పింఛను 3000 రూపాయల నుంచి 4000 రూపాయలకు పెంచడంతోపాటు ఇంటి వద్దనే లబ్దిదారులకు అందించే కార్యక్రమం కొనసాగుతుం దన్నారు.అలాగే అధికారం చేపట్టగానే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మెగా డీఎస్సీని నిర్వహించడం జరుగుతుందన్నారు. తదనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం టిడిపి నాయకులతో కలిసి గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు.ఈ నేపథ్యంలో ఇంటింట హారతులు,పూల వర్షాలతో స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలోనూ ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించారు. అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ముద్రించి ప్రజాసేవకు తనను గెలిపించాలని ఆయన ప్రాధేయ పడ్డారు.ఉమ్మడి ఎన్డిఏ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వరప్రసాద్ను గెలిపించాలని ఆయన కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోకి ప్రవేశించగానే మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి కొబ్బరికాయలతో దిష్టి తీయించారు.అంతకు మునుపు ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం రామచెల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.ఈ కార్యక్రమానికి టిడిపి,బిజెపి,జనసేన నాయకులు మాజీ ఎంపీపీ మస్తాన్, మాజీ టిడిపి అధ్యక్షులు పరమశివం మోహన్,ప్రభాకర్ రెడ్డి,శశి కుమార్,కుబేద్రన్, శోభ, ప్రదీప్, ఆనందయ్య,రవి, సురేష్, రాధాకృష్ణయ్య,యుగంధర్, హేమభూషణం ,కృష్ణ,గుర్రప్ప, బిజెపి మండల అధ్యక్షుడు ముని ప్రతాప్,సత్యవేడు మునికృష్ణయ్య, బాల మురళీకృష్ణ,నారాయణ, బాలాజీ, అమూల్,గణేష్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్తూరులో రోడ్‌షో నిర్వహించిన టిడిపి అభ్యర్థులు

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు నగరంలో ఎన్డిఏ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు చిత్తూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ లు శుక్రవారం సాయంత్రం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ రోడ్ షో ను నిర్వహించారు. జిల్లా కేంద్రమైన చిత్తూరునగరం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలని. కావున చిత్తూర్ నగర్ వాసులు విజ్ఞతతో ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలనివిజ్ఞప్తిచేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేత కాజూరు బాలాజీ పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీతోనే నాయి బ్రాహ్మణుల సంక్షేమం

-కోట చంద్రశేఖర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీతోనే నాయీ బ్రాహ్మణుల సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ అన్నారు. రేణిగుంటలో శుక్రవారం నాయీ బ్రాహ్మణ సాధికార సమితి ఆధ్వర్యంలో సెలూన్ షాపులకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట చంద్రశేఖర్ మాట్లాడుతూ... నాయీ బ్రాహ్మణులు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. టీడీపీ హయాంలో నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి చేపట్టిన పథకాల గురించి కోట చంద్రశేఖర్ వివరించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అరాచక పాలన పోయి నీతికి నిజాయితీకి మారుపేరు అయిన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పాలన కావాలంటే సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నాయీబ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్పూడి గోవి, డి.కృష్ణమూర్తి, పి.సుబ్రహ్మణ్యంపాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి ప్రచార జోరు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సత్యవేడు నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి యాతాటి రమేష్ బాబు ప్రచార జోరు పెంచారు, మండలంలో గురువారం పుత్తేరి, పెల్లేటివారి కండ్రిగ, ఆలత్తూరు, పల్ల మాల, గాజుల పెళ్లూరు, బి ఎన్ కండ్రిగ, తదితర గ్రామాలలో చెరకు గడ రైతుకు ఓటు వేయాలని ప్రచారం చేపట్టారు, సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న క్రమంలో స్వతంత్ర అభ్యర్థి యాతాటి రమేష్ బాబు, ఆయన సతీమణి డాక్టర్ దుర్గాదేవి, లు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా వీరి పై మహిళలు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారుపార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దప్పుకొట్టి ప్రజల్లో ఫుల్? జోష్?ను నింపుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము మీ వారమే ఆదరించండి, ఆదుకోండి, ఆలోచించి ఓటు వేయండి, అన్న నినాదంతో ప్రజల్లోకి వెళుతున్నారు, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడానికి ప్రత్యేక దృష్టితో ఈ నియోజకవర్గం ప్రజలకు అభివాదం తెలుపుతూ ప్రచారాన్ని ఊరకలేత్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో , ముని సుబ్బయ్య, గాజుల పెళ్లూరు కాటూరు రమణయ్య, దామా మునెయ్య, రమేష్, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రమ్మరాజుపల్లెలో కృపాలక్ష్మి ప్రచారం

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని ఎర్రమరాజు పల్లెలో శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి ఇంటింటా ప్రచారంలో ఓటర్లు బ్రహ్మ రథం పట్టారు. ఎర్రమ్మరాజుపల్లి, దళితవాడ, రౌత్తాని గుంట, తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృపాలక్ష్మి మాట్లాడు తూ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఓటర్లకు వివరించారు. నన్ను ఒకసారి ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యసించారు. ఎంపీ పి.లత బాలాజీ మాట్లాడుతూ పేదల కోసం ఎన్నో సంక్షే మ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుం దన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా కృపాలక్ష్మికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, ఎంపిక రెడ్డప్పకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఓటర్లతో ఆప్యా యంగా పలకరించి చిరునవ్వుతో నమస్కారం చేశారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, జిల్లా కోశాధికారి ధనంజయ రెడ్డి, ఎంపీటీసీ రాధిక రెడ్డి, మాజీ మండల కన్వీనర్ ధనంజయ వర్మ,వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి, నాయకులు పట్నం ప్రభాకర్ రెడ్డి, రవిరెడ్డి,రాజా రెడ్డి, వరాల్ రెడ్డి, శేషాద్రి, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నుండి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో వైసీపీ నేతలు వరుసగా టీడీపీ లోకి జంప్ అవుతున్నారు. గురువారం వైసీపీకి చెందిన మొగరాల సర్పంచ్ బొట్టా మధుసూదన్ నాయుడు తన అనుచరులతో కలిసి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకోగా శుక్రవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో గాదంకి పంచా యతీ, మిట్ట గాదంకి చెందిన వైసీపీ నేతలు బాబు, సుధాకర్, శేఖర్, శివరా మ్, ప్రసాద్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. నాని వీరందరికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మంచి కోసం పరితపించే పులివర్తి నాని కుటుం బం వెంటే నిలుస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కాంక్షించే వారంతా తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామమని పులివర్తి నాని పేర్కొన్నారు. అందరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

కాపు బలిజ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - వెంకటగిరి : శ్రీకృష్ణదేవరాయ సంస్థ వెంకటగిరి టౌనుతిరుపతి జిల్లా ఆధ్వర్యంలో వెంకటగిరి టౌన్ లో 5/ 5/ 2024 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు కాపు బలిజ ఆత్మీయ సమావేశం ఎస్ ఆర్ కళ్యాణి మండపం అనగా (మదర అకాడమీ) కాలేజీ ప్రాంగణంలోని కళ్యాణ మండపము నందు ఉదయం 10 గంటలకు కాపు బలిజ ఆత్మీయ సమావేశం జరగబడును ఈ సమావేశానికి ఆల్ ఇండియాకాపు రత్అయినటువంటి శ్రీ దాసరి రాము,డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మరియు తెలకుపల్లి రాఘవయ్య మరియు పలమాల సుధాకర్ మరియు చదలవాడ సుచరిత్ర మిగిలిన చాలామంది కాపు నాయకులు అందరూ హాజరు అవుదురు కావున ప్రతి ఒక్కరూ మన సొంత కార్యములాగా అనుకొని పై కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని తోట కృష్ణయ్య ఆల్ ఇండియా రాయల్ కాప్స్ జనరల్ సెక్రటర జనసేన నాయకులు మరియు శ్రీకృష్ణదేవరాయ సంస్థ అధ్యక్షులు తిరుపతి జిల్లా వెంకటగిరి ఒక ప్రకటనలో తెలిపారు.

వైసీపీలో చేరిన చక్రాల ఉష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగు మహిళ తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు చక్రాల ఉష శుక్రవారం వైసీపీలో చేరారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఈమెకు కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. చక్రాల ఉష అంతర్గత విభేదాలతో ఇటీవల టీడీపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. చక్రాల ఉష చేరిక సందర్భంగా వైసీపీ నేతలు శ్రీకాళహస్తిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాను శ్రీధర్ రెడ్డి, కాసరం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర – నాయుడుపేట : నాయుడుపేట పట్టణ పరిధిలో జువ్వలపాలెం రోడ్డు నందు ఉన్న నాయుడుపేట ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి అపార్ట్మెంట్ నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తంబిరెడ్డి మణిరెడ్డి, కలికి మాధవరెడ్డి,జయరామయ్య,బైనా మల్లికార్జున్ రెడ్డి, పేట చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, పేర్నాటి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా డెంగ్యూ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర – బైరెడ్డిపల్లి : వైద్యాధికారి ఆధ్వర్యంలో బైరెడ్డిపల్లి వివో మీటింగ్ నందు హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి ఆరోగ్యం విద్య బోధిస్తూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, బోదకాలు,, చికెన్ గున్యా మొదలగు జ్వరాలు వస్తాయని నివారణ కొరకు పరిసరములు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, దోమలు పుట్టకుండా ఉండుటకు నీటి నిలువలు తొలగించాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. వడదెబ్బ నివారణకు ఎండలోకి వెళ్లేటప్పుడు టోపీ, గొడుగు రుమాలు, వంటివి వాడాలని కాటన్ దుస్తులు వదులుగా ధరించాలని అనవసరంగా ఎండలో తిరగకూడదని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అడల్ట్ బిసి వాక్సినేషన్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మి, ఆశ మొబిన, వివో లీడర్లు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

విశాలాంధ్ర – వి.కోట: మండలంలో తెలుగుదేశం పార్టీ లోకి పలువురు చేరారు. శుక్రవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. అమర్నాథ్ రెడ్డి వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి వచ్చిన వారిలో ముదరందొడ్డి పంచా యతీలోని ఏడుచుట్ల కోట గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపి లోకి చేరారని చేరిన వారిలో వి. గురుస్వామి. వార్డు సభ్యుడు చిన్న రాయుడు లవన్ కుమార్, బి ఆనందప్ప, మురుగేష్, అశ్రఫ్‌లు ఉన్నారు. కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ రామ చంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, క్లస్టర్ ఇంచార్జ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గంగారపూర్ వాసులు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర – పలమనేరు : పలమనేరు మండలం కొలమాసనపల్లి పంచాయతీ గంగాపూర్ గ్రామానికి చెందిన పలువురు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పలమనేరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి సమక్షంలో ఆ గ్రామానికి చెందిన పి మహేందర్ రెడ్డి, మధుకుమార్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి,వెంకటేష్ రెడ్డి, జివిస్ రెడ్డి, దివాకర్ రెడ్డి, ఏకాంబరం రెడ్డి,దేవేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి తదితరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారందరికీ పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు కొలమాసనపల్లి పంచాయతీ నాయకులు ఉన్నారు.

సత్యవేడును అక్రమాలకు అడ్డాగా మార్చుకున్నారు

-మాజీ మంత్రి ఆలపాటి రాజ

విశాలాంధ్ర– సత్యవేడు:సత్యవేడు నియోజకవర్గాన్ని వైసీపీ నేతలు అక్రమాలకు అడ్డాగా మార్చుకున్నారని మాజీ మంత్రి ఆలపాటి రాజా విమర్శించారు.ఆలపాటి రాజ శుక్రవారం సత్యవేడు నియోజకవర్గంలో పర్యటించి ఎన్నికల ప్రచార సరళని పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల అవినీతి పాలన పట్ల ప్రజలు విసిగిపోయి ఉన్నారని తెలిపారు.సీఎం జగన్ అసమర్థపాలనతో అన్ని రంగాలు కుంటు పడ్డాయన్నారు.ప్రత్యేకించి వ్యవసాయ రంగం కుదేలు అయిపోయింది అన్నారు.సబ్సిడీ నుంచి ఇన్పుట్ సబ్సిడీ వరకు రైతులకు లేకుండా చేసి, వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. యువతను మత్తు పదార్థాలకు బానిసగా చేసి, వారి జీవితాలతో చెలగాటమాడారని ఆరోపించారు.సత్యవేడు నియోకవర్గంలో సహజ వనరులైన గ్రావెల్, ఇసుక,కంకర తమిళనాడుకి తరలించి వేలకోట్ల రూపాయలు అక్రమంగా ఆర్జించి,మళ్లీ ఎన్నికల్లో గెలుపొందాలని కుటిల ప్రయత్నాలు సాగిస్తున్నారని తెలిపారు. ఈనెల 13వ తేదీ ఎన్నికలలో టిడిపికి ఓట్లు వేసేందుకు ప్రజలు కసిగా ఉన్నారని,నిశ్శబ్ద విప్లవంతో టీడీపీకి చారిత్రాత్మక గెలుపును అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.

ఎస్‌విసిఈలో ఎంప్లాయబిలిటీ స్కిల్స్‌పై సెమినార్

విశాలాంధ్ర – తిరుపతి: తిరుపతి కరకంబాడిలోని ఎస్విసిఈ (శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్)లో కౌటిల్య ఇన్స్టిట్యూషన్ కంపెనీచే 'ఎంప్లాయబిలిటీ స్కిల్స్ (ఉద్యోగ నైపుణ్యాలు) మరియు కెరీర్ అవేర్ నెస్ ' అనే అంశంపై బి.టెక్ తృతీయ సంవత్సర విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. దీనిలో కౌటిల్య కంపెనీ డైరెక్టర్– శ్రీధర్, సీనియర్ మేనేజర్ ఎన్.ఎస్.రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్– డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ – ఎస్.సుధాకర్ రెడ్డి, విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంనకు ప్లేస్మెంట్ కో ఆర్డినేటర్ టి.సంతోష్ కుమార్ రెడ్డి అన్ని ఏర్పాట్లు చేసారు. తర్వాత ప్రిన్సిపాల్ మరియు ప్లేస్మెంట్ సెల్ సిబ్బంది కౌటిల్య డైరెక్టర్ శ్రీధర్ ను మరియు సీనియర్ మేనేజర్ ఎన్.ఎస్.రెడ్డి ను సన్మానించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపాధి నైపుణ్యాల యొక్క ప్రాధాన్యత పై అవగాహనా పెంచుకోవడం చాలా కీలమన్నారు. విద్యార్థులకు జీవితంలో క్రమశిక్షణ తో పాటు 'సమయ పాలన' అనేది చాలా ముఖ్యమన్నారు. సోషల్ మీడియా లో వచ్చే కథనాలకు ఎక్కువ మంది విద్యార్థులు ఇప్పుడు బానిసలు అయ్యి, తమ ఉజ్వల భవిషత్తును వదులుకొంటున్నారు. బి.టెక్ స్టూడెంట్స్ యొక్క నాలుగు సంవత్సరాలు చాలా అమూల్యమైనవి. ఈ సమయంలో వ్యక్తిత్వం ను మెరుగు పరుచుకోవడానికి ప్రముఖ రచయిత పుస్తకాలూ చదవాలన్నారు. ఐ.ఐ.ఎం (ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ మేనేజ్ మెంట్) లాంటి కేంద్ర ప్రభుత్వ కాలేజీ లలో చెయ్యాలంటే, మీరు బి.టెక్ ఫైనల్ ఇయర్ లో (ప్రతి సంవత్సరం నవంబర్) జరిగే క్యాట్ (కామన్ అడ్మిషన్ టెస్ట్) అనే జాతీయ స్థాయి ఎగ్జామ్ రాయాలి. అలానే, మీరు విదేశాలలో విద్యని అభ్యసించాలంటే – మాస్టర్ అఫ్ సైన్స్ కోసం జి.ఆర్.ఈ. (గ్రాడ్యుయేట్ రికార్డు ఎగ్జామినేషన్స్) మరియు ఐ.ఈ.ఎల్.టి.ఎస్. (ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సర్వీస్) అనే రెండు పరీక్షలు రాయాలి. కాబట్టి సరైన మరియు సమగ్ర సమాచారం తో మీకు అనేక అవకాశాలు మీకున్నాయన్నారు.

వైకాపాకు వరుణుడి ప్రచారం అంటూ పుకార్లు

విశాలాంధ్ర – వి.కోట: దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి పరిపాలన కొనసాగిన అప్పటి రోజుల్లో ఆయన ముఖ్యమంత్రి గా ఉన్నన్నిరోజులు సహజంగానే వర్షాలు బాగా కురిసేవని ఆయన తర్వాత జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం ఈ ఐదేళ్ల కాలంలో చెరువులు నిండి వంకలు పోయిన దాఖలాలు ఉన్నాయని ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలు జరగనున్న సమయంలో వర్షాలు పడుతున్నాయంటే మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని పలువురు వాట్సప్ స్టేటస్ ల్లో పోస్టులు పెడుతున్నారు. మండు వేసవి లో ఎన్నికలు రావడం ఒకటైతే ఇదే సమయంలో వర్షాలు పడుతుండటంతో ప్రజలు సెద తీరడంతో పాటు కరువు మన దరికి రాదని చర్చించుకోవడం గమనార్హం.

ఏం మొఖం పెట్టుకొని ప్రజలను ఓట్లడుగుతారు

జగన్ పర్యటనపై మాజీ మంత్రి అమర నాథ్ రెడ్డి

విశాలాంధ్ర – పలమనేరు : వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఏ వర్గానికి న్యాయం చేయలేదని గత హామీలకే దిక్కులేదు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ప్రజలను ఓట్లడుగుతారనీ మాజీ మంత్రి అమర నాథ్ రెడ్డి జగన్ మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎరుగుత్తి బాలాజి తో పాటు పలువురు అమరనాథ్ రెడ్డి సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ... నయవంచన చేయాలనుకుంటే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరనీ నియోజక వర్గంలో గతంలో ఆపేసిన పనులు... గుప్పించిన హామీల అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలనీ డిమాండ్ చేశారు

ఎమ్మెల్యే గా ఒక్క అవకాశం ఇవ్వండి

అమ్మ నాన్నలా పేరు నిలబెడతా: నేదురుమల్లి

విశాలాంధ్ర –బాలాయపల్లి : ఎమ్మెల్యే గా ఒక్క అవకాశం ఇవ్వండి మా అమ్మ నాన్న లా అభివృద్ధి చేస్తానని వెంకటగిరి నియోజకవర్గం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలం లోని కోనంగుంట, చిలమనూరు, సంగవరం, కోటంబేడు, మల్లెమాల, భైరవరం, పెరిమిడి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి,మాజీ ఏ ఎమ్ సి చైర్మన్ వెందోటి మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, వైస్సార్సీపీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కాటూరు రామతులసి రెడ్డి, వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

సహజ వనరులన్నీ చెవిరెడ్డి దోచేశారు

- ఎన్నికల ప్రచారంలో టీడీపీ నేత మనోహర్ చౌదరి

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : పదేళ్లపాటు చంద్రగిరిలో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా ఉన్న సహజ వరులను దోచేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇప్పుడు ఒంగోలుకు పారిపోయారని తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మనోహర్ చౌదరి ఆరోపించారు.చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పంచాయతీల వారీగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగి స్తున్నారు.అందులో భాగంగా శుక్రవారం సి.మల్లవరం పంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో వందలాది మంది తెలుగు తమ్ముళ్లు మహిళలు కలిసి పంచాయతీ పరిధిలోని శ్రీనివాసపురం,ముస్లిం పేట,కాలూరు హరిజనవాడ తదితర ప్రాంతాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే జరిగే మేలును వివరించారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర, మునయ్య,నవీన్, ప్రభు, మురళి, జానకి,షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

బిడ్డల భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించుకొందాం

విశాలాంధ్ర – చంద్రగిరి: బిడ్డల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ ని గెలిపించు కొందామని మహిళలు ముక్తకంఠంతో నినదించారు. వైకాపా పాలనలో మహిళలకు భద్రత కరువైందని మహిళా సాధికారిక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలుగింటి ఆడపడుచులు శుక్రవారం బజార్ వీధిలో ప్రచారం కొనసాగించారు. జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు రాజుల వినోద్ రెడ్డి, సక్మూరి ధనంజయ రెడ్డి ల ఆధ్వర్యంలో చంద్రగిరిలోని ప్రతి దుకాణదారులకు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం సాగించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించి ప్రజలంతా పై పథకాలు అందుకోవటానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, సుబ్బమ్మ, ధనమ్మ, సుమతి, కాపు విధి సునీల్,నాయుడమ్మ, మాని కొండ కన్నయ్య నాయుడు,గురవారెడ్డి మహిళలు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాబోవు ఎన్నికల్లో చంద్రబాబే సీఎం

విశాలాంధ్ర – సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం ఖాయమని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవడం తథ్యమన్నారు

పోస్టల్ బ్యాలెట్‌కు ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు

ఉదయం 9 గం. నుండి సాయంత్రం 6 గం.ల వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి: పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలలో విధులు నిర్వర్తించే సిబ్బందికి, అత్య వసర శాఖలో పనిచేసే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల శాఖలు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు ఫారం 12, 12డీ సమర్పించిన వారు ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఈ నెల 5, 6వ తేదీల్లో వినియోగించు కోవచ్చున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఏ నియోజకవర్గంలో ఓటు ఉంటుందో ఆ నియోజ కవర్గం ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించు కోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం సవరించిన నిబంధన 18ఏ ప్రకారం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఉద్యోగులు తప్పనిస రిగా ఫెసిలిటేషన్ కేంద్రంలోని డ్రాప్ బాక్స్ లో తప్పనిసరిగా వేయాల న్నారు. తిరుపతి జిల్లాలో గూడూరులో జడ్పీ బాలుర ఉన్నత పాఠ శాల... సూళ్ళూరుపేటలో శ్రీ వీఎస్ఎస్ సీ గవర్న మెంట్ డిగ్రీ కళా శాల.. .వెంకటగిరిలో విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళా శాల...చంద్రగిరికి సంబంధిచి తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ హ్యూమానిటీస్ బ్లాక్-1... తిరుపతి వారికి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల... శ్రీకాళహస్తిలో స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల... సత్యవే దులో ఎంపీడీవో కార్యాలయం ఫెసిలిటేషన్ కేంద్రాలుగా ఏర్పాటు చేశామని కలెక్టరు తెలిపారు. ఇక తిరుపతి జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తూ పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఇతర జిల్లాల ఓటర్లు తిరుపతి ఎస్వీయూ క్యాంపస్ హైస్కూల్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించు కోవచ్చున్నారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేందుకు విధిగా ఎపిక్ ఐ డి(ఓటరు కార్డు), ఆధార్ కార్డ్, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఇతర గుర్తింపు కార్డు... ఎన్నికల విధులకు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వుల కాపీలను తీసుకు వెళ్ళాల్సి ఉంటుందన్నారు.

5, 6 వ తేదీలలో
పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి, అత్యవసర శాఖలో పనిచేసే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల వారి ఓటు హక్కుని ఈ నెల 5, 6 వ తేదీలలో వినియోగించుకోవచ్చునని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు-2024కు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని, ఈ నేపథ్యంలో జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సంబంధించి ప్రతి నియోజకవర్గ పరిధిలో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఉ.9.30 నుండి సా.6 గం. ల వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోగలరని, జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాలలో పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగస్తులు జిల్లా కలెక్టరేట్ లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చునని ఇందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటన తెలిపారు. ఫెసిలిటేషన్ వివరాలు :-పుంగనూరు నియోజకవర్గానికి బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పుంగనూరు,నగరి నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం జడ్పీ ఉన్నత బాలికల పాఠశాల, పుత్తూరు.జీ డి నెల్లూరు నియోజవర్గ సంబంధించి ఎం పి పి పాఠశాల, జీ డి నెల్లూరులో,చిత్తూరు నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం వి వి కె ఎన్ ప్రభుత్వ కళాశాల లో, మ పూతలపట్టు నియోజకవర్గానికి జడ్పీ ఉన్నత పాఠశాల, పూతలపట్టువల మనేరు నియోజక వర్గం నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పలమనేరు కుప్పం నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పంలో,పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్నిణ వినియోగించుకునేందుకు విధిగాఎపిక్ ఐ డి కార్డు ఆదార్ కార్డ్ ప్రభుత్వం చే జారీ చేయబడ్డ ఇతర గుర్తింపు కార్డులు. ఎన్నికల విధులకు కేటాయిస్తూ ఇచిన ఉత్తర్వుల కాపీలను తీసుకు వెళ్ళాల్సి ఉంటుందని తెలిపారు.

ఈ రంగులు ఎన్నికల అధికారులకు
కనిపించవా..?

శాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలం లోని గుడిపాల పంచాయతి కార్యాలయానికి వైకాపా రాగు లు తొలగించని అధికారులు ఎన్నికలు కోడ్ అమలులో లో ఉన్నా ఎన్నికలకు కేవలం 9 రోజులు మాత్రమే వ్యవధి ఉన్నా అధికారులు ఈ రంగులను తొలగించ కుండా చోద్యం చూస్తున్నారు. గుడిపాల గ్రామ పంచాయతి కార్యా లయ బవనానికి ఉండటం అది 209 పోలింగు కేంద్రం పక్కనే ఉండటం గమనార్హం. ఈ రంగులు ఏ అధికారికి కనబడలేదా లేక ఎవరు గమని స్తారులే అని వదిలేసారా, ఎన్నికల అధికారులు అధికార పార్టీకే కొమ్ము కాస్తున్నారా అంటానికి ఇదే నిదర్శనం. సంబంధిత అధికారులను ఎన్నికల నియమావళి ఉల్లంగన ప్రకారం వేటు వేయ వలిసిందిగా ప్రతిపక్ష నాయకులు డిమాండు చేస్తున్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కాయం

- మంత్రి ఆర్కేరోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కాయం అని మంత్రి ఆర్కేరోజా అన్నారు. బుధవారం పుత్తూరు మునిసిపాలిటీ 21 వ వార్డు పరిధి లోని చెర్లోపల్లి, చిన్నరాజు కుప్పం, అనుబంధ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం కాలనీలలో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అహర్నిశలు కృషి చేసి ఆదర్శంగా నిలిచిన రోజమ్మను భారీ మెజారిటీతో మళ్ళీ గెలిపిస్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు మేనిఫెస్టోలో చెప్పేవంతా నమ్మేలా లేదన్నారు. ఎలాగైనా ముఖ్యమంత్రి పీఠం ఎక్కేయాలన్న తపన మాత్రమే కనిపిస్తోందన్నారు. నిజాయితీగా వ్యవహరించే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకేమద్దతుగానిలబడతామన్నారు. మంత్రి ఆర్కేరోజా మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత బలమైందో చంద్రబాబుకు తెలుసన్నారు. జగనన్నను ఢీ కొట్టడం సాధ్యం కాదని తెలుసన్నారు. అందుకోసమే జనసేనతో పొత్తు, ఆపై బీజేపీతో పొత్తు, ఆపై అంతర్గతంగా కాంగ్రెస్ పార్టీతో పొత్తు అంటూ తన జిమ్మిక్కుల తెలివితేటలు ప్రదర్శిస్తూ వచ్చారని అయినా లాభం లేకపోవ దంతో చివరి ప్రయత్నంగా ప్రజలను మభ్యపెట్టే మేనిఫెస్టోను ప్రయోగించారని అది ప్రజల ముందు తేలిపోయిందన్నారు. ప్రజలు విశ్వసనీయతను చాటుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీవైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆ ర్సిపి పార్టీ అధ్యక్షులు, వైస్ ప్రెసిడెంట్లు క్రియాశీల సభ్యులు, జే.సి.ఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కమిటీ చైర్మన్లు, మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్‌లో చదివిన విద్యార్థులు ఉత్తమ సమాజ నిర్మాతలు

- యస్వీయూ వి.సి. శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీనివాస ఆడిటోరియంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం విద్యార్థులు శ్రమతో, నేర్పుతో విద్యాభ్యాసం చేయాలని కోరారు. ఆర్ట్స్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతారన్నారు. పట్టుదలతో చదివిన విద్యార్థులు భవిష్యత్తులో రాణిస్తారని చెప్పడానికి యస్వీయూలో లా చదివిన విద్యార్థులు జిల్లా జడ్జీలుగా నియమించబడ్డారని తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత ఉపకులపతి చొరవతో కళాశాల దినోత్సవ ఉత్సవాలు జరుగుతున్నాయని తెలి పారు.కళాశాల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన యస్వీయూ ఉపకులపతి ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మన అభిప్రాయంతో పాటు తోటి వారి అభిప్రాయాన్ని అర్థం చేసుకోవాలి అన్నారు. మన ప్రవర్తనను కాలాన్ని బట్టి దిశానిర్దేశం చేసుకుంటూ అభివృద్ధి పథంలో పయనించాలని విద్యార్థులను కోరారు. స్నేహం నాలుగు కాలాల పాటు శాశ్వతం కావాలంటే మనం అహం కార రాహిత్యంతో గడపాలని విద్యార్థు లను కోరారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక అంశాలతో కూడిన జ్ఞాపకాలతో విశ్వ విద్యాలయం నుండి వెళ్లాలని కోరారు. చదువుతో పాటు సామాజిక జ్ఞానం అవసరమని , ఆర్ట్స్ చదివిన వారిలో ఆ జ్ఞానం అధికంగా వుం టుందన్నారు. భావి భారత నిర్మాణంలో ఆర్ట్స్ చదివిన విద్యార్థుల పాత్ర అత్యుత్తమంగా వుంటుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో డీన్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ఆచార్య మురళీధర్ , యస్వీయూ పాలకమండలి సభ్యులు ఆచార్య సుమకిరణ్ క్రీడలు, సాంస్కృతిక కార్యక్ర మాల్లో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు , డీన్లు,యస్వీయూ ఆర్ట్స్ కళాశాల ఆచార్యులు, పరిశోధకులు , విద్యార్థులు , బోధనేతర సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

జూన్ 1 నుండి 5 వరకు తిరుమలలో హనుమాన్ జయంతి ఉత్సవాలు

టీటీడీ సేవలపై రాష్ట్ర గవర్నర్ స్పందన అమోఘం : డయల్ యువర్ ఈవోలో ఎవి.ధర్మారెడ్డి



విశాలాంధ్ర - తిరుపతి : తిరుమలలోని ఆకాశగంగ వద్ద శ్రీ బాలాంజ నేయస్వామివారి ఆలయంలో జూన్ 1 నుండి 5వ తేదీ వరకు ఐదు రోజుల పాటు హనుమత్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించే దుకు విస్తృ తంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని మీటింగ్ హాల్‌లో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. అనంతరం మీడి యాతో మాట్లాడారు. వేసవి సెలవుల్లో తిరుమల శ్రీవారి దర్శ నార్థం విశేషంగా విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుం డా ఏర్పాట్లు చేపట్టామన్నారు. క్యూలైన్లు, కంపార్ట్ మెంట్లలో నిరంత రాయంగా అన్నప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు, అల్పాహారం, వైద్య సౌకర్యాలను అంది స్తున్నామన్నారు . ఆలయ మాడ వీధుల్లో, భక్తుల సంచారం ఎక్కువగా ఉన్న అన్ని ప్రాంతాల్లోనూ, ఎండ వేడి నుండి ఉపశమనం కల్పించేందుకు చలువపందిళ్లు, చలువసున్నం, కార్పెట్లు ఏర్పాటు చేశాం. నేలపై నీళ్లతో ఎప్పటికప్పుడు పిచికారి చేస్తున్నామ న్నారు. నారాయణగిరి ఉద్యాన వనాలు, ఆలయ పరిసరాల్లో భక్తులు సేద తీరేందుకు తాత్కాలిక షెడ్లు ఏర్పాటుచేశా మన్నారు. తిరుమలలోని ఆకాశగంగ వద్ద ఉన్న శ్రీ బాలాం జనేయస్వామివారి ఆలయంలో జూన్ 1 నుండి 5వ తేదీ వరకు ఐదు రోజుల పాటు హనుమత్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామ న్నారు. ఇందులో భాగంగా జూన్ 1న శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ బేడి ఆంజనే యస్వామివారికి విశేషంగా తిరుమంజనం, 7వ మైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామివారికి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. హనుమత్ జయంతి సందర్భంగా ఆకాశగంగ వద్ద ఉన్న శ్రీ బాలాంజనేయ స్వామివారికి విశేష అభిషేక, పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. హనుమంతుని జన్మ విశేషాలు, ఇతర అంశాలను ఆధ్యాత్మికపరంగానే కాకుం డా వైజ్ఞానిక కోణంలో కూడా ప్రముఖ పండితుల తో ప్రసం గాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు . భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలోని అంజనాద్రి, ఆకాశగంగ, నాదనీరాజనం వేదికలపై అన్నమాచార్య, దాససాహిత్య, హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులతో ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్ర మాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో జూన్ 2న ఉదయం సూర్యోదయంతో సంపూర్ణ సుంద రకాండ అఖండ పారాయణం ప్రారంభమవుతుంది .ఇందుకు కృషి చేసిన జేఈవో, డిఈవో, ప్రిన్సిపాళ్లు, హెడ్మాస్టర్లు ఇతర బోధనా సిబ్బ ందిని ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.బర్డ్‌లో నిరుపే దలకు ఉచితంగా మోకాలి కీళ్ల మార్పిడి మరియు ఇతర ఎముకల సంబంధిత వ్యాధులకు అందిస్తున్న చికిత్స, శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ ఆసుపత్రిలో ఉచితంగా గుండె శస్త్రచికి త్సలు చేసి చిన్నారులకు టీటీడీ అందిస్తున్న సేవల పట్ల రాష్ట్ర గవర్నర్ అభినం దించారన్నారు.ఈ కార్యక్రమంలో జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, ఎస్వీబీసి సిఈవో షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ - 2 జగదీశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

5,6 తేదిల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోండి

: రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నియోజకవర్గంకు సంబందించిన పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఈ నెల 5,6 తేదిల్లో తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ను వినియోగిం చుకోవచ్చని తిరుపతి ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గములో ఓటరుగా నమోదు కాబడి పోస్టల్ బాలట్ కు దరఖాస్తు చేసుకొన్న ఉద్యోగస్తులు ఎలక్షన్ డ్యూటీలో పాల్గొనున్న అధికారులకు ఉద్యోగస్తుల, అత్యవసర సర్వీస్ కు సంబందించిన ఉద్యోగస్తుల సౌకర్యార్థం కొరకు తమ ఓటు హక్కు వినియోగించుకోనుటకు పోస్టల్ బాలట్ పెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయటమైనదని, 5,6 తేదీల యందు ఉదయం 9:00 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల తిరుపతి యందు ఏర్పాటు చేసిన పెసిలిటేషన్ సెం టర్స్ నందు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఓటింగ్ కు వచ్చిన పుడు తమ ఎన్నికల విధులకు నియమించబడిన ఉత్తర్వులు, ఉద్యోగి గుర్తింపు కార్డు, ఎపిక్ కార్డు లేదా ఏ ఇతర ఫోటో ఐ.డి తప్పనిసరిగా తీసుకొని రావలెను, 6వ తేదిన అత్య వసర సేవల సిబ్బంది, పోలీస్ సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని తెలిపారు.